# Awareness on Corona Virus at Dravidian University

**తేది:09.03.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య ఆధ్వర్యంలో కరోనా వైరస్‌పై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం వర్శిటీ శ్రీకందుకూరి వీరేశలింగం ఆడిటోరియంలోని సెమినారు హాలులో నిర్వహించిన కొరోనా వైరస్ అవగాహన కార్యక్రమానికి వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా కుప్పం కేర్ ఆస్పత్రి వైద్యులు జయరాజు మాట్లాడుతూ... కొరోనా వైరస్ (కోవిడ్-19) వ్యాప్తి గురించి ప్రజలు అప్రమత్తతో ఉండాలేగానీ ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు లక్ష మంది ఈ వైరస్ బారిన పడితే మరణాల శాతం కేవలం 3.2 శాతం మాత్రమే ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి, మన శరీర భాగాలైన కళ్ళు, ముక్కు, నోరు నుంచి స్రవించే ద్రవాలను ఒకరి ఒకరు వ్యాప్తి చెందకుండా చూసుకుంటే ఈ వైరస్‌ను 90 శాతం వరకు దరిచేరకుండా చూడవచ్చని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి ఒక్కరూ చేతిరుమాలు, బట్టలు వేరువేరుగా ఉంచుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరికైనా వైరస్ సోకినాక అది బయటపడాలంటే 14 రోజుల సమయం పడుతుందన్నారు. కావున 14 రోజులు తరువాత జలుబు, దగ్గు, జ్వరం వచ్చినా కూడా దానిని మనం కొరోనా వైరస్ కింద పరిగణించలేమని అన్నారు. ప్రస్తుతానికి భారతదేశంలో కొరోనా వైరస్ బారిన పడి ఎవరూ మరణించలేదన్నారు. ఈ వైరస్ ఎక్కువ బరువు ఉండటం వలన ఒక వ్యక్తి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే మనం ఒక మీటరు (మూడు అడుగులు) దూరం ఉండగలిగితే దీని వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. భారతదేశం ఉష్ణమండల ప్రాంతం కాబట్టి ఇలాంటి ప్రాంతంలో వైరస్ వ్యాప్తి చెందే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.

అనంతరం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి చేతుల మీదుగా కేర్ ఆస్పత్రి వైద్యులు జయరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో వర్శిటీ ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డా.వి.గోపాల్, డా.కేశవమూర్తి, డా.శ్రీప్రియ, డా.మెర్సీజ్యోతి, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.






NATIONAL SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Corona Virus
Awareness & Prevention Programme
NSS Co-ordinator
Dr.S.Chinna Reddaiah
DRAVIDIAN UNIVERSITY

